సూర్య
www.suryaa.com

# విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

అశ్వారావుపేట టౌన్, అశ్వారావుపేట రూరల్, పినపాక, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, పాల్వంచ రూరల్

నోట్ : అనుభవం కలిగిన వారికే ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...






శుక్రవారం 7, మార్చి 2025 | 8 పేజీలు




# జూలూరుపాడుకు చేరుకున్న గోదావరి నీళ్లు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తరలించే గోదావరి నీళ్లు జూలూరుపాడు మండలాన్ని బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో తాకాయి. మండలంలోని నల్లబండ బోడు గ్రామం వద్ద మండల పరిధిలోకి ప్రవేశించాయి.సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా రాత్రి 10గంటలకు రాజీవ్ లింక్ కెనాల్ గేట్ల వద్దకు చేరాయి.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏన్కూరు రాజీవ్ లింక్ కెనాల్ ను బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గేట్లు ఎత్తి ప్రారంభించారు. రాజీవ్ లింక్ కెనాల్ లోని గోదావరి జలాలకు పట్టు వస్త్రాలు సమర్పించి, కాలువలోని గోదావరి జలాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హారతినిచ్చి నీటిని రాజీవ్ లింకు కెనాల్ లోకి విడుదల చేశారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణం ప్రారంభమైన దుమ్ము గూడెం వద్ద నుంచి సరిగ్గా 100 కిలోమీటర్ల మైలు రాయి జూలూరుపాడు, వినోభనగర్ సరిహద్దు వద్ద ఏన్కూర్ రాజీవ్ లింకు కెనాల్ ను నిర్మించారు.

- రాజీవ్ లింకు కెనాల్ ద్వారా సాగర్‌కు అనుసంధానం
- గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- గోదారి జలాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి, ఎమ్మెల్యేలు
- కాలువకు భూములిచ్చిన రైతుల రుణం తీర్చలేనిది- మంత్రి తుమ్మల
- జూలూరుపాడు,యాతాలకుంట టన్నెల్‌ను పూర్తి చేస్తామన్న మంత్రి
- నెరవేరిన చిరకాల స్వప్నం- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- జన్మ ధన్యమైందన్న వైరా ఎమ్మెల్యే

2వ పేజీలో...



# శ్రీరామనవమి వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

- భద్రాచలంలో ఏప్రిల్ 6 7 న, శ్రీరామనవమి మహా పట్టాభిషేకం
- ఉన్నత అధికారులు సమన్వయంతో పనిచేయాలి..
- విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వద్దు..
- భక్తులకు టిక్కెట్లు ఆన్లైన్ ద్వారా75% శాతం కేటాయించాలి..
- గోదావరి స్నానాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి..
- గజ ఈతగాండ్లు సిద్ధంగా ఉండాలి..
- తనిఖీ నిర్వహించిన లడ్డులే దేవస్థానం కౌంటర్లలో అమ్మాలి..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)- దక్షిణ అయోధ్యగా భాసిల్లిన, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ నెల 6,7న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి రానున్న రామ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని, తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జితేష్‌విపాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. 2వ పేజీలో...

# ఒలంపియాడ్ టాలెంట్ ఎగ్జామ్‌లో ప్రతిభ చూపిన డాక్టర్ చక్రి స్కూల్ విద్యార్థి



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఖమ్మం నగరం ముస్తఫా నగర్ లోని డాక్టర్ చక్రి స్కూల్ విద్యార్థి తన ప్రతిభను చాటుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం నుండి సెకండ్ లెవెల్ జీకే టాలెంట్ టెస్ట్ లో ఆ పాఠశాల విద్యార్థి సిహెచ్ నీరజ్ కుమార్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ జ్ఞాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ రావు చేతుల మీదుగా మెమొంటోను బహుకరించారు. ప్రముఖ మిమిక్రీ కళాకారులు కళారత్న మల్లం రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు అశోక్ కుమార్, సత్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జె.యన్.టి.యు ఫలితాలలో 9.85 యస్.జి.పి.ఏతో

# రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)- నిన్న ప్రకటించిన జె.యన్.టి.యు. తృతీయ సంవత్సర ఇంజనీరింగ్ ఫలితాలలో తమ కళాశాల బి.టెక్. డాటాసైన్స్ విద్యార్థిని నూనె ప్రియంవధ సహస్వీ 9.85 యస్.జి.పి.ఏతో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని, మొత్తంగా 12 మంది విద్యార్థులు 9.00 యస్.జి.పి.ఏ. పైగా సాధించటం ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 2లో

# నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు

రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ

7లో



# జూలూరుపాడుకు చేరుకున్న గోదావరి నీళ్లు





మొదటి పేజీ తరువాయి

ఈ లింక్ కెనాలను ఎన్ఎస్పి అనుసంధానం చేశారు.గత సంవత్సరం ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసగూడెం వద్ద పంపు హౌస్ ద్వారా నీటిని సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలోకి విడుదల చేశారు.ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి 8.6 కిలోమీటర్ల దూరం నిర్మించినరాజీవ్ లింకు కెనాల్ కు రూ 85 కోట్ల ఖర్చు చేశారు.లింక్ కెనాల్ ద్వారా ఎన్ఎస్పి కాలువ నుంచి వైరా రిజర్వాయర్ కు నీటిని తరలించి 17వేల ఎకరాల ఆయకట్టు, సాగర్ కాలువ 87 వేల ఎకరాల ఆయకట్టు, లంక సాగర్ ఏడువేల ఎకరాల ఆయకట్టుకు నీటిని స్థిరీకరించనున్నారు.కాలువ నిర్మాణంలో సుమారు 29.14 ఎకరాల భూమి కోల్పోయిన నిర్వాసితులకు 35 కోట్ల రూపాయలను నష్టపరిహారం చెల్లించారు.లింక్ కెనాల్ పరిధిలో రెండు రెగ్యులేటర్లు,7 బ్రిడ్జిలు 7 వాగు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా నీటిని పారించనున్నారు.ఏన్కూర్ రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభించిన అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సుమారు 10 సంవత్సరాల సుదీర్ఘ కాలం అనంతరం సీతారామ ప్రాజెక్టు మొదటి ఫలితాన్ని రైతులకు అందజేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కెనాల్ కు అడిగిన వెంటనే తమ విలువైన భూములను కాలువ నిర్మాణానికి ఇచ్చిన రైతుల పాదాలను గోదావరి జలాలతో కడుగుతామని,వారి రుణం తీర్చలేనిదని ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారిని సన్మానం శాలువాలతో సన్మానించారు.సీతారామ ప్రాజెక్టు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసామని తుమ్మల పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం శ్రీ రాముని దర్శనార్థం విచ్చేసిన సమయంలో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణ ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దేవుని దయ,ముఖ్యమంత్రి సహకారంతో నేడు రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని జూలూరుపాడు, సింగభూపాలెం, మూకమామిడి చెరువులకు సీతారామ ద్వారా గోదావరి జలాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జూలూరుపాడు,యాతాలకుంట టన్నెల్ పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దని రైతులకు భరోసా నిచ్చారు.ఖమ్మం,భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు శక్తివంతన లేకుండా రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం కొరకు సహకరించారని మంత్రి పేర్కొన్నారు.కృష్ణా జలాలకు గోదావరి నీళ్లు అనుసంధానం చేస్తూ అశ్వరావుపేట, సత్తుపల్లి, వైరా, పినపాక నియోజకవర్గాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు.తగు సమయానికి రెండు జిల్లాల రైతుల భూములకు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.భగవంతుడు ఇచ్చిన శక్తి, ప్రజల ఆశీర్వాదం వల్ల 43 ఏళ్లు ప్రజా సేవలో తన జన్మ ధన్యమైందన్నారు.త్వరలో జగ్గయ్యపేట నుండి భద్రాచలం వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభమవనున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.తాను ఏ పార్టీలో ఉన్నా జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంన్నానని తుమ్మల పేర్కొన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఏదైతే మాట ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.గోదావరి జలాలను ఇక్కడి రైతులకు అందించాలన్నదే లక్ష్యంగా తాను పనిచేశానని, జిల్లా మంత్రుల సహకారంతో నేటికీ తన కోరిక నెరవేరిందని, రైతుల పక్షాన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,జిల్లా మంత్రులకు రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.నేడు ఎన్ఎస్పి కాలువకు రాజీవ్ కెనాల్ ను అనుసంధానం చేయడం సంతోష కరమన్నారు. కాలువ నిర్మాణంతొ తన జన్మ ధన్యమైందని,మంత్రి తుమ్మల అతి తక్కువ సమయంలో రాజీవ్ లింక్ కెనాల్ పై ప్రత్యేక ద్రుష్టి సారించి పూర్తి చేయించారన్నారు.కాలువ నిర్మాణంలొ భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ 21లక్షలు నష్ట పరిహారం అందించి వారి కళ్ళల్లో అనందం నింపిన ఘనత మంత్రి తుమ్మల కు దక్కుతుందన్నారు. మొత్తంగా నేడు రాజీవ్ లింక్ కెనాల్ ను పండుగ వాతావరణంలొ ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందన్నారు. రాజీవ్ లింక్ కెనాల్ కాలువ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలుఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలొ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, రాష్ట్ర మార్కఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాయల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, ఇరిగేషన్ సిఈ ఏ శ్రీనివాస రెడ్డి, ఎస్ఈ ఎస్ శ్రీనివాసరెడ్డి, ఈఈ అర్జున్, డిఈ చంద్రశేఖర్, జెఈ సాగర్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, భద్రాద్రి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వేల్పుల నరసింహారావు ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి





మొదటి పేజీ తరువాయి

గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికపై అన్ని శాఖల ఉన్నత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం, కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ 6, 7న మిథిలా స్టేడియంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలు ఉన్నత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండ పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలన్నారు. సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కళ్యాణం పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని, విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన తెలియజేశారు.. శ్రీరామనవమి వచ్చే భక్తులకు మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండ రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలన్నారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, ఐసియు వార్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని దేవస్థానం ఈవో రమాదేవికి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కల్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సీతారామచంద్రస్వామి కళ్యాణం ,పట్టాభిషేకం అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలన్నారు.భద్రాచలం ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలాగా సన్న హాలు చేస్తున్నామని, ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు, మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలాగా రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల పటిష్ట భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం, పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లతో పోలీసులు నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. అనంతరం,ఈనెల 8న జరగనున్న మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ జిల్లా కలెక్టర్ ఐటిడిపిఓ ఉన్నత అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ సింగ్ కుమార్, కొత్తగూడెం డి ఆర్ డి ఓ విద్యాచందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధుసూదన్,దేవస్థానం ఈవో రమాదేవి అన్ని శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జె.యన్.టి.యు ఫలితాలలో 9.85 యస్.జి.పి.ఏతో రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.

మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణతో జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో తమ కళాశాలను అగ్రస్థానంలో నిలిపిందని ఆయన తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులు, నాణ్యమైన విద్యాబోధనతో కేవలం సి.యస్.ఈ. లోనే కాక అన్ని విభాగాలలోను సత్తాచాటామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎప జి. ధాత్రి తెలిపారు. అటానమస్ హోదాకు తగ్గ రీతిగా ల్యాబ్స్, లైబ్రరీ మరియు ఇతర అత్యాదునిక సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించగలిగామని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ సి.యస్.డి. విభాగములో నూనె ప్రియంవధ సహస్వీ 9.85, ఈ.సి.ఈ లో బుర్రి ఉషశ్రీ, సి.హెచ్. రాధిక, యస్.కె. హాఫీజ్ 9.50, సి.యస్.ఈ. లో యమ్. సాయి దీప్తి 9.4, ఈ.సి.ఈ. లో జి. మనుశ్రీ, యస్. కార్తీక్ 9.35, సి.యస్.ఈ లో యమ్.డి. ఆయేషా 9.25, ఈ.సి.ఈ. లో బి. రిచిత 9.20. సి.యస్.ఈ. సాయి అమూల్య 9.10, ఈ.ఈ.ఈ. లో జి. శ్రీలక్ష్మి, యమ్.డి. సానియా 9.0 యస్.జి.పి.ఏ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డాఎప యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు డాఎప అమిత్బంధాజ్, నాగమణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చిన్నారికి అన్నప్రాశన వేడుక



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)– చిన్నారులకు తల్లిదండ్రులు దేవాలయాలు, ఇల్లు, గ్రామ దేవతల వద్ద అన్న ప్రాశన వేడుక జరుగుతూ ఉంటాయి కానీ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తల్లిదండ్రులు ఒక చిన్నారికి అన్న ప్రాశన వేడుక జరిపించి బిఆర్ అంబేద్కర్ దేవుడు లాంటివారు అని పలువురికి ఆదర్శంగా నిలిచారు. అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నీలం సురేష్, సంధ్య దంపతుల కుమారుడు మోక్ష అన్నప్రాశన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక ను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి నూతన రంగులు వేయించి ముస్తాబు చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారికి అన్నం తినిపించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని కుమారుడి ఉజ్వల భవిష్యత్ ఆదర్శంగా ఉండాలన్నారు. చిన్నారి అన్న ప్రసన్న వేడుక అంబేద్కర్ పాదాలు చెంత నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్నారి తండ్రి పుసుగూడెం పాఠశాలలో పిడిగా, తల్లి అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ నందు లైబ్రేరియన్ గా విధులు నిర్వహిస్తున్నారు. చిన్నారిని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు ఆశీర్వదించారు.

# ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఎర్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కర్యక్రమాల ప్రదర్శనను ఉపాధ్యాయులతో కలిసి ఆయన వీక్షించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ఉపాధ్యాయురాలు శ్రీలత, సంధ్య, ఏఏపీసి చైర్మన్ సీత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు మానవ జీవితానికి ఎంతో మేలు

**గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు హరిత మిత్ర డాక్టర్ గొళ్ళ భూపతి రావు...**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– పచ్చని చెట్లు మానవ జీవితానికి ఎంతో మేలు చేస్తాయని మనిషికి కావలసిన జీవ వాయువుని అందిస్తాయని హరిత మిత్ర డాక్టర్ గొళ్ళ భూపతి రావు అన్నారు. గత పది సంవత్సరాల క్రితం ఐటీడీఏ రోడ్లో గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలోనాటిన చెట్లను భద్రాచలం పట్టణంలో ఓ గృహ యజమాని తమ వాటర్ పైప్ లైన్కు చెట్టు అడ్డొస్తుందనే పేరుతో చెట్టును నరికేస్తున్న సమాచారం తెలుసుకున్న గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షులు, హరితమిత్ర డా. గోళ్ళ భూపతి రావు, రాత్రికి రాత్రే హుటా హుటిన బయలుదేరి వెళ్ళి, చెట్లు నరికి వేస్తున్న సదరు గృహ యజమానికి చెట్లు నరకవద్దని చెట్ల ప్రయోజనాల గురించిఅతనికి కౌన్సిలింగ్ ఇచ్చి చెట్లు నరికివేతను ఆపేశారు.ఈ సందర్భంగా భూపతి రావు మాట్లాడుతూ చిన్న,చిన్న కారణాలతో చెట్లను నరకవద్దని, రోజు రోజుకుపెరిగిపోతున్న వేసవి తాపన్ని తగ్గించేది వృక్షాలేనని వాటిని కాపాడుకుంటేనే మనం, మన బావితరం ఆరోగ్యంగా ఉంటామని, మానవ జీవితానికి చెట్లు ప్రాణవాయువుని అందిస్తాయని, మనిషి జీవితానికి చెట్లు ఎంతో మేలు చేస్తాయని దయచేసి ఎవరూచెట్లను నరకవద్దని, అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే తమ దృష్టికి తీసుకొస్తే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకునే వరకు ఊరుకోమని ఆయన తెలియజేసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం చండ్రుగొండ మండల పరిధిలోని బెండలపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రామకృష్ణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బాలికుంట గ్రామంలో వేముల గోపాల్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేదా మోహన్ రావు, వైస్ చైర్మన్ లు నల్లమోతు వెంకటనారాయణ, భూపతి ధనలక్ష్మి, నరుకుల్ల వాసు, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, చండ్రుగొండ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, భూపతి శ్రీనివాసరావు, కీలోత్ శ్రీనివాస్ నాయక్, కల్లెం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ బాలు, బాబురావు, జానకి రాములు, పోశం హనుమంతరావు, అంగోత్ లక్ష్మణ్, యాకూబ్, బాదుషా, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఇల్లందు మున్సిపల్ కమిషనర్





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణంలోని వివిధ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పేద గిరిజన విద్యార్థులకు ప్రభుత్వపరంగా అందవలసిన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా.. లేదా అన్న విషయమై స్థానిక మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ బుధ,గురువారాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం గిరిజన బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. అదేవిధంగా గురువారం పాకాల రోడ్డు సందుగల గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్ళి తులుత అక్కడ ఉన్న మెను బోర్డునుపరిశీలించారు. అనంతరం శానిటేషన్ వంట, గదులు, మరుగుదొడ్లు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ చిన్నచిన్న లోటుపాట్లు ఉండడంతో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల హాస్టల్ సిబ్బంది జాగ్రత్తలు వహించాలని, ప్రభుత్వం నుండి వచ్చే మెనూ తప్పనిసరిగా అమలుపరచాలని ఆయన సూచించారు.ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, అధ్యాపకులు గర్వించేలా ఉన్నత ఉద్యోగాలను సాధించాలని అన్నారు. అప్పటికే మధ్యాహ్న భోజన సమయం ఆసన్నం కావడంతో శ్రీకాంత్ హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# సుజాతనగర్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి**

**ఇంటర్మీడియట్ విద్య ఇక మండల కేంద్రంలోనే**

**హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది. పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేఖ రాశారు. దింతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది.ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో జరగనున్న వేడుకలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ కోరారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తలతో మహిళా దినోత్సవ వేడుకల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై, ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల ఆనాడు మహిళా నాయకురాలు 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న అన్నారు. మార్చి 8న మహిళా హక్కుల సాధన దినోత్సవం గా ప్రపంచ దేశాల్లోని మహిళలు జరుపుకుంటున్నారనీ, ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉన్నదిని, మహిళా సాధికారత అని చెప్పున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో, నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతుందని విమర్శించారు. 33% రిజర్వేషన్ కల్పిస్తామని, దాన్ని 2026 అమలు చేస్తానని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు గాలి పద్మ, దాసరి లక్ష్మి, కమటం ఈశ్వరమ్మ, వగ్గేలా పద్మ, భాను, సత్తెమ్మ, అనసూర్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వనం నుండి జనంలోకి పగిడిద్దరాజు




**గుండాల,సూర్య (మేజర్ న్యూస్) –** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్ద రాజు జాతరను మండలపరిధిలోని యాపలగడ్డలో అర్రెమ్ వంశీయులు ప్రతి సంవత్సరం ఘనంగా మూడు రోజులపాటు నిర్వహిస్తుంటారు. రెండవ రోజు గురువారం వనదేవతను వనం నుండి జనంలోకి ఆదివాసి సంప్రదాయాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం యాపలగడ్డ సమీపంలోని గద్దెలపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకై ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్రెమ్ వంశీయులు, నిర్వాహకులు ఆదివాసి సాంప్రదాయాల నడుమ జోగుకు వెళ్ళుట, వనదేవతలను గంగా స్నానం చేయించుట కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్రెమ్ వంశీయులు, జాతర నిర్వాహకులు, వడ్డెలు, తలపతులు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సిపిఐ పట్టణ కార్యదర్శి సాయిబాబు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కిన్నెరసాని రోడ్డ్ లో త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంటు ను సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు సేనగారాపు శ్రీనివాస్,గదేగానీ సత్యనారాయణ, బొమ్మన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ రోహిత్ రాజు

### బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ




**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)–** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. గురువారం బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరా లను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

# తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు





### సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా నీళ్లు విడుదలపై రైతులు హర్షం

### బీడు భూములను సాగు భూములుగా తీర్చిదిద్దిన మహానీయుడు కేసీఆర్

### ఈ ప్రాంత గిరిజన భూములకు కూడా ప్రభుత్వం నీళ్లు ఇవ్వాలి

### రైతులు బిఆర్ఎస్ డిమాండ్

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పాలాభిషేకం నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని బండాలపాడు గ్రామ శివారులో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కాలువ వద్ద రైతులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అందరూ కలిసి తమ ప్రాంతానికి వచ్చిన గోదావరి జలాలకు పసుపు, కుంకుమ, పూలు, చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి గోదావరి జలాలతో జలాభిషేకం, పాలాభిషేకం, నిర్వహించారు. అనంతరం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( కేసీఆర్ ) దూరదృష్టితో ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల సంక్షేమం కోసం గోదావరి జలాలు రైతులకు అందించాలనే ఉద్దేశంతో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల మీద ఆధారపడి పంటలు పండించిన రైతులు, వర్షాలు సరిగా లేక తమ పొలాలు ఎండిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని. వీటన్నింటిని గ్రహించిన కెసిఆర్ ఈ ప్రాంత గిరిజన రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి గోదావరి జలాలను ఉమ్మడి జిల్లా ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సరైన వర్షాభావం లేక ఎండిపోతున్న పంట పొలాలకు కాలువల ద్వారా గోదావరి జలాలను రైతులకు అందించగలుగుతున్నారంటే అది కేవలం కేసీఆర్ కృషి ఫలితమే అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులకు నీళ్ళు అందించాలని కేసీఆర్ కృషి చేశారని. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు ఇవ్వకుండా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, ములకలపల్లి, మండలాలకు కూడా లింకు కాలువలు ఏర్పాటుచేసి చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మేడా మోహన్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ లు నల్లమోతు వెంకటనారాయణ, భూపతి ధనలక్ష్మి, చంద్రుగొండ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు పూసం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజన్నరావు, మాజీ ఎంపీటీసీలు చాపలమడుగు రామరాజు, నాయకులు సత్తి నాగేశ్వరరావు, నరుకుల్ల వాసు, కిలోత్ శ్రీనివాస్ నాయక్, జానకి రాములు, కళ్లెం వెంకటేశ్వర్లు, ఉగ్గం శ్రీను, నాగరాజు, అప్పాజీ, అంచ కృష్ణ, యాకూబ్, బాదుషా, శ్రావణ్, బాబురావు, కారం నరసింహారావు, తదితరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాచలం బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని గదులు, మరుగుదొడ్లు, బట్టలు ఎండబెట్టుకునే స్థలాన్ని, వంటగదిని, పరిశీలించారు. రోజువారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. వసతి గృహంలో గదుల డోర్లు, కిటికీలు, మరుగుదొడ్ల డోర్లు, మెయిన్ గేటు సరిగా లేకపోవటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని రిపేరు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతి గృహంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరాను ఆదేశించారు. వస్తి గృహంలో పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ అందిస్తున్నారా అని తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏరోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేసి వంట చేయాలని సూచించారు. వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బీసీ సంక్షేమాధికారి ఇందిరా, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్షంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మామ, అత్త అయినా వెంపటి నరసింహారావు, అనసూయమ్మ జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని మునిసిపల్ డి ఈ స్వరూపరాణి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న తిరుమలరావు పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి స్వరూపరాణి చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు రూ 10వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం రూ 10వేలు సహాయం అందజేయడం చాలా సంతోషకర అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సందర్భంగా సాయిబాబా ను స్వరూపరాణి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న,బి వి సత్యనారాయణ, జకరయ్య, పద్మ, లక్ష్మి, ఆదినారాయణ, శంకర్, వెంకన్న, శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, అల్లి వేంకటేశ్వర్లు, టిడిపి నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక పార్కును కామేపల్లి లో ఏర్పాటు చేయాలి

-తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

-మల్లెంపాటి అప్పారావు డిమాండ్



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మార్చి 5 ఖమ్మం నగరం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గిరిజన ప్రాంతాన్ని గాలికి వదిలివేసిన కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గత 2 నెలల క్రితం జిల్లాకు వచ్చిన మంత్రులు ప్రకటించిన పారిశ్రామిక పార్కును కామేపల్లి మండలంలో ఏర్పాటు చేయాలని తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, జిల్లా నాయకులు కర్నాటి అశ్వని కుమార్, కాట్రగడ్డ రమేష్ లు కోరారు. కామేపల్లి మండలం లో ఏర్పాటు చేస్తే అటు కారేపల్లి ఇటు ఏన్కూర్ మండలాలకు సమదూరంలో ఉండటం వలన మూడు గిరిజన మండలాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేటు పారిశ్రామిక వేత్తలు ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం లేదు. ఇప్పటి వరకు ఈజిల్లాలో పెత్తనం చేసిన మంత్రులు ఎవ్వరూ కూడా ఈగిరిజన ప్రాంతాన్ని పట్టించుకోలేదు. సీతారామ ప్రాజెక్టుకి కూడా ఎప్పటికప్పుడు అరకొర నిధులు మాత్రమే విడుదల చేస్తున్నారు. నీళ్ళు నిధులు కొరకు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కూడా ఈ గిరిజన ప్రాంతానికి ఇంకా అన్యాయమేనా? ఇలాంటి పారిశ్రామిక పార్కు కామేపల్లి మండలంలో ఏర్పాటు చేయాలని గతంలోనే తెలుగుదేశం పార్టీ తరపున జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రాలు అందించాం. పారిశ్రామిక పార్కు కామేపల్లి మండలంలో ఏర్పాటు అయ్యేవరకు తెలుగుదేశం పార్టీ చేసే పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నా మన్నారు.

## మహిళా ప్రాంగణంలో ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ






ఖమ్మం, (సూర్య బ్యూరో): మహిళాప్రాంగణం, టేకులపల్లి, ఖమ్మం నందు ఆపదమిత్ర వాలింటీర్లకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో వరదలు, ముంపులు పెనుప్రమాదాలు ఎవైనా సంభవించినప్పుడు ఆపదలో ఆదుకోవడానికి ఆపదమిత్రలుగా తీసుకోవటం జరిగినది. శిక్షణా కార్యక్రమును జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారంనిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్, పోలీస్, ఫిషరీష్ విపత్కర సమయాలలో ఆదుకొనే సంబదిత లైన్ డిపార్టెంట్లు వారి వారి శిక్షణా కార్యక్రమాలను వాలింటీర్లకు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ, ఖమ్మం జాయింట్ డైరెక్టర్, యానిమల్ హజ్బుందరి ఖమ్మం , జిల్లా ప్రణాళికాధికారి, ఖమ్మం , మిషన్ భగీరథ అధికారి మొదలగు జిల్లా అధికారులు హాజరయ్యారు.

## బనిగండ్లపాడు నూతన వైద్య భవనంలో సేవలు ప్రారంభం..



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- బనిగండ్లపాడు నూతన వైద్య భవనంలో గురువారం డాక్టర్ ప్రశాంత్ వైద్య సేవలు ప్రారంభించారు. తగిన వైద్య సిబ్బంది , ప్రభుత్వం నిర్మించిన భవనంలో రోగులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని అందరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రశాంత్ సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రంజిత్, కార్తీక్ లోహిత,అశ్విని రాథోడ్ లక్ష్మి, శశిపూర్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , అనుమోలు వెంకట కృష్ణారావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబురావు,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి. వెంకటరెడ్డి,దేవరకొండ రాజీవ్ గాంధీ మాజీ సర్పంచ్ జంగా.పుల్లారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణ రెడ్డి, శివాలయం కమిటీ వైస్ చైర్మన్ పెద్దమళ్ళ.మోహన్ రావు, శీలం నరేందర్ రెడ్డి, పెద్దమళ్ళ.రాంబాబు, తల్లపురెడ్డి రామిరెడ్డి,వేమిరెడ్డి రామిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## తల్లాడ పరుపుల కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం



సూర్య ,తల్లాడ మేజర్ న్యూస్ మార్చి 6

తల్లాడ మండల కేంద్రం లోని మల్లవరం రోడ్డులో పీఎంఆర్ పరుపుల కంపెనీలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి, పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. లక్షలాది రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం.పరువుల కంపెనీలో చెలరేగిన మంటల్లో పరుపులు,విలువైన మిషనరీ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు 30 లక్షల రూపాయల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతి నిత్యం నిర్బంధాల జీవిత గడిపిన రవన్న..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి6)మండలంలోని పేదల కోసం ప్రతి నిత్యం నిర్బంధాల జీవితాన్ని రాయ సుభాష్‌చంద్రబోస్ (రవన్న) గడిపారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాశ్ అన్నారు. గురువారం మాధారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి, హరిజన, గిరిజన, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ సమస్యలపై 50 ఏండ్లు అజ్ఞాత జీవితం గడిపి త్యాగజీవి అని కొనియాడారు. నిత్యం ప్రజాక్షేమానికి పరితపించే ఆదర్శ నేత రవన్న ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారాన్నరు. రవన్న 9వవర్ధంతిని ఈనెల 11న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కోయల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు,గడ్డం వెంకన్న, నరేష్, ఎర్రయ్య, ప్రసాద్, హరీష్, నరసింహారావు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సంవత్సరం పరీక్షలకు 10 మంది గైర్హాజరు... ప్రిన్సిపాల్





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి) మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు 12వ తరగతి చదువుతున్న ద్వితీయ సంవత్సర పరీక్షలకు కారేపల్లిలోని రెండు పరీక్ష కేంద్రాలలో 423 మందికి 413 మంది హాజరైనారు.10 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు,అయినట్లు చీఫ్ సూపర్నిటెండెంట్లు ఎం.వనిత, మురళి లు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వారు తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

## బ్లేడ్‌తో కోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలింపు.




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా మనస్థాపానికి గురి అయిన పాలకుర్తి నాగరాజు తన రెండు చేతులు ను బ్లేడుతో కోసుకొని ఆత్మ హత్యయానికి పాల్పడిన సంఘటన సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన పాలకుర్తి నాగరాజు, సౌమ్య అదే గ్రామానికి చెందిన ఇద్దరు గత 10. సంవత్సరాలు క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం ఇటీవల భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండటంతో భార్య పుట్టింటికి వెళ్లి ఏడాది కాలం నుంచి పుట్టింట్లోనే ఉంటుంది. మద్యానికి బానిసైన పాలకుర్తి నాగరాజు ఆర్థిక ఇబ్బందులతో పాటు భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురి అయ్యి మద్యం మత్తులో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన రెండు చేతులను బ్లేడుతో కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి 108 కు సమాచారం ఇవ్వడంతో స్థానిక సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శర రవేగంగా కోదాడ క్రాస్ రోడ్డు నుండి కరుణగిరి రోడ్డు డివైడర్ల మరమ్మత్తు పనులు

-శ్రీ రామనవమిలోగా పూర్తి చేయాలి , -ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడాలి

-రోడ్డు ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాలి

-ఆర్ అండ్ బి అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం రూరల్ మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు నుండి కరుణగిరి రోడ్డు వరకు రోడ్డు, డివైడర్లు చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తు పనులను శ్రీరామనవమి లోపు పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలకనుగుణంగా రహదారులు, సర్కిళ్లు, డివైడర్ల రిపేర్ పనులు మొదలయ్యాయి. పూర్తయిన డివైడర్లు, సర్కిళ్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా, మొక్కలు నాటేలా, పెయిటింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎదులాపూర్ మున్సిపల్ కమిషనర్, ఖమ్మం కలెక్టర్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు. అలాగే ఖమ్మం బ్యూటిఫికేషన్ మరియు ఎదులాపురం మున్సిపాలిటి బ్యూటిఫికేషన్ కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ సిటి బ్యుటిఫికేషన్ ఇంఛార్జి కృష్ణ, %×ఖీూ% ని కోరడం జరిగింది. శ్రీ రామనవమి వరకు ఖమ్మం నుంచి భద్రాచలం వెళ్లే రోడ్డు మరియు ఖమ్మం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు మరియు వాహనదారులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఆధునిక హంగులతో డివైడర్లను సుందరీకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# బీసీ విద్యార్థులకు మహర్దశ...




**-మంత్రి తుమ్మల కృషితో బీసీ హాస్టల్ భవనాలు**
**-ఖమ్మంలో 3 భవనాలకు సర్కారు గ్రీన్ సిగ్నల్**
**-ఒక్కో భవన నిర్మాణానికి రూ .3 కోట్లు చొప్పున రూ. 9 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు**
**-ఆధునిక హంగులతో సరికొత్త భవనాల నిర్మాణం**
**-సంక్షోభం నుంచి "సంక్షేమం" దిశగా బీసీ హాస్టల్స్**
**-త్వరలో శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల**
**-బీసీ విద్యార్థుల ప్రగతి బాటకు మంత్రి "తుమ్మల" శ్రీకారం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిధిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు నెం. 50, తేదిః 05.03.2025 జారీ చేసింది. ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు.

**మంత్రి తుమ్మల... అభివృద్ధి మంత్రం...**





మంత్రి తుమ్మల పేరు వింటేనే అభివృద్ధికి చిరునామాగా మారిపోయింది. తుమ్మల అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే తుమ్మల నానుడిగా మారిపోయింది. ఎక్కడ అభివృద్ధి అవసరం ఉంటే అక్కడ తుమ్మల ఉంటారని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చెబుతోంది. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఒక్కో భవనానికి రూ.3 కోట్లు...**

ఖమ్మం నియోజకవర్గంలో అత్యాధునిక హంగులతో నిర్మించనున్న బీసీ వెల్ఫేర్ భవనాలకు ప్రభుత్వం 9 కోట్ల రూపాయలు విడుదల చేసింది.





ఒక్కో భవనానికి రూ. మూడు కోట్ల చొప్పున మంజూరయ్యాయి. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెంలో బిసి బాయ్స్ హాస్టల్స్, ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల బీసీ బాయ్స్ హాస్టల్-1, ఖమ్మం నగరంలోని జహీర్ పురాలోని బీసీ బాయ్స్ హాస్టల్-2 కు నూతన భవనాలు మంజూరయ్యాయి. ఈ మూడు భవనాలను ఆధునిక హంగులతో సరికొత్త సాంకేతిక పద్ధతులతో నిర్మించనున్నారు. వీటి నిర్మాణానికి మంత్రి తుమ్మల త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. నూతన భవనాల నిర్మాణంతో బీసీ విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే నూతన మెనూ తో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాంకేతిక హంగులతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటి నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు చేస్తున్నారు. బీసీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రగతి బాటలు వేసేలా మంత్రి "తుమ్మల"కృషి చేయనున్నారు.

# సోలార్ విద్యుత్తు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస చారి**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే సూర్యఘర్ సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస చారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యఘర్ పథకంలో భాగంగా ప్రజలందరూ సోలార్ సిస్టం ఇంటిపైన బిగించుకుంటే ఉత్పన్నమయ్యే విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకోవచ్చునని అదనంగా ఉన్న విద్యుత్తును ప్రభుత్వానికి అన్ని ఆర్థిక భారం పడకుండా లాభ పడవచ్చునని తెలిపారు. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడుకోవటానికి సూర్య ఘర్ సోలార్ విద్యుత్ పథకం ద్వారా విద్యుత్ వృధాను నివారించవచ్చునన్నారు. సుమారు ఎకరం భూమి ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం 25 సంవత్సరాల అగ్రిమెంట్ పై సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటే తద్వారా వచ్చిన విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్మినట్లయితే యూనిట్ కు రూ. 3.40 పైసలు చెల్లించడం జరుగుతుందన్నారు. తాను ఖమ్మం జిల్లాలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన వాడినని జిల్లా ప్రజలకు విద్యుత్ సేవలు అందించాలనే ఉద్దేశంతో బదిలీపై రావడం జరిగిందన్నారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన కూడా జరిగిందని, ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. మండలంలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో





పనిచేయాలని సూచించారు. విద్యుత్ ఉద్యోగులు విధుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు ఎక్కేటప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలను ఉపయెాగించాలన్నారు. విద్యుత్తు సిబ్బంది విద్యుత్ వినియోగదారులకు, రైతులకు అందుబాటులో ఉంటూ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం సేవలు కొనసాగించాలన్నారు. విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత వల్ల గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రైతులు జిల్లా విద్యుత్ శాఖ అధికారిని కోరారు. ఈ సమావేశంలో వైరా డీఈఈ బి శ్రీనివాసరావు, ఏ డి ఈ కిరణ్, ఏ ఈ ఈ మనోహర్, సీనియర్ లైన్స్పెక్టర్, లైన్ ఇన్స్పెక్టర్ లు, ఫోర్ మెన్, లైన్ మెన్ లు, ఏఎల్ఎంలు, ఈఆర్వో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం.. కొత్త రూల్స్ ఇవే

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మధిర లో మొత్తం నాలుగు సెంటర్లలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రశాం తంగా ప్రారంభమ య్యాయి. ఈనెల 20వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులను కాస్త ముందుగానే అంటే 8 గంటలకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అలాగే 9.05 గంటలకు వచ్చిన విద్యార్థులను కూడా అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.. మధిరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 258 కి గాను 253 మంది హాజరు కాగా 5 మంది గైర్హాజరయ్యారు.శ్రీనిధి జూనియర్ కళాశాలలో179 కి గాను 176 మంది హాజరు కాగా 3 మంది గైర్హాజరయ్యారు మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 314 మందికి గాను 305 హాజరుకాగా 09 గైర్హాజర్, సుశీల జూనియర్ కళాశాలలో 221 కి గాను 219 మంది హాజరు కాగా 2 మంది గైర్హాజరయ్యారు
మొత్తం విద్యార్థులు 972 గాను 955 మంది పరీక్షలకు హాజరు కాగా 17మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు అధికారులు తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండగా.. సెల్ఫోన్ సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించలేదు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించాయి. కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు.



# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
భారత రాష్ట్ర సమితి పార్టీ క్యాలెండర్ ని డైరీలను పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అట్టహాసంగా ఆవిష్కరించారు. వియ్యం బంజర గ్రామంలోని టిఆర్ఎస్ నాయకులు కొప్పుల గోవిందరావు ఇంటి వద్ద మండల గులాబి పార్టీ శ్రేణులు సమావేశమై పార్టీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయిలో బలోపేతంగా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గులాబీ తండు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రవ ంలో చెక్కిలాల మోహన్ రావు, కనగాల వెంకటరావు, కనగాల సురేష్ బాబు, పసుమర్తి వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, గోదా చెన్నారావు, మందడపు అశోక్ కుమార్, లగడపాటి శ్రీను, వంగ గిరిజాపతి, కోమటి ప్రసాద్, కొప్పుల రంగరావు, గౌస్,మల్లెల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు....

## -జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
## -కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్‌లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ అభివృద్ధి గ్రామ స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు, గ్రామాలలో డిజిటల్ సేవలు మెరుగుపర చడానికి, ఆర్థిక ప్రగతి ఈ గవర్నెన్స్ అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోని 10 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా, మన ఖమ్మం జిల్లా ఇందులో ఎంపిక కావడం జరిగిందని తెలిపారు .ఖమ్మంలోని 589 గ్రామ పంచాయతీ లలో ఇప్పటికే 434 కామన్ సర్వీస్ సెంటర్ లు ఏర్పాటు చేసి డిజిటల్ సేవలు అందిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో మిగిలిన 155 గ్రామాలలో సైతం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళా సంఘాలచే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, 68 మంది స్వశక్తి మహిళా సంఘాలను గుర్తించామని, మిగిలిన సెంటర్లకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 155 గ్రామాలలో కామన్ సర్వీస్ సెంటర్లను మహిళలకు కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మహిళా శక్తి క్రింద స్త్రీ టీ బ్రాండ్ ఏర్పాటు చేసి మంచి విజయం సాధించామని తెలిపారు.ఎస్.పి.వి %ఉ% హెడ్ జి2సి డా. విఘ్నేష్ స్వర్ణ మోహన్ మాట్లాడుతూ, ప్రజలకు సహాయార్థంగా ఉండేందుకు కామన్ సర్వీస్ సెంటర్ పని చేస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్లలో రెండు కంప్యూటర్లు ఉండాలని, దివ్యాంగులు సైతం వినియోగించుకు నేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలిసేలా బోర్డు పెట్టాలని అన్నారు. ప్రభుత్వ, బ్యాంకింగ్, ఆదార్ సేవలు, ఇతర పౌర సేవలను కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా అందే సేవలు కామన్ సర్వీస్ సెంటర్ నుంచి కూడా అందేలా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రుణాలు మంజూరు చేస్తే బ్యాంకులో నుంచి కమీషన్ లభిస్తుందని, కామన్ సర్వీస్ సెంటర్ నుంచి బీమా, కరెంట్ బిల్లులు, ఇతర బిల్లుల చెల్లింపులు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ దరఖాస్తు, క్రెడిట్ కార్డు, బస్సు, రైల్, విమాన టికెట్ల బుకింగ్ వంటి వివిధ రకాల సేవలు అందించడంలో మంచి కమీషన్ లభిస్తుందని అన్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలపై ఫిర్యాదుల నమోదుకు కూడా కామన్ సర్వీస్ సెంటర్ వినియోగించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎస్బిఐ ఆర్ఎం లింగస్వామి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, సి.ఎస్.సి. రాష్ట్ర హెడ్ కె. సునీల్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన
# చేసిన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు
## రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ముువ్వ విజయ బాబు

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలం సాయి ప్రభాత నగర్ లో సాయి బాబా గుడిదగ్గర నివాసం వుంటున్న ఖమ్మం జిల్లా కమ్మ సంఘం సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాస్ మనవరాలు భావిష్ను (వజ్జ మైత్రేయ కూతురు) మొదటి పుట్టిన రోజు వేడుకను ఘనం గా జరిపినారు. ఈ పుట్టిన రోజు వేడుక లో మువ్వ విజయ బాబు పాల్గొని చిరంజీవి భావిష్ను నీ అక్షింతలు వేసి ఆసర్వదించారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈ ని స్వాగతించిన మధిర సబ్ డివిజన్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఇటీవల బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మధిర స బ్ డివిజన్ కి విచ్చేసిన ఇనుగుర్తి శ్రీనివాసచారి కి మధిర సబ్ డివిజన్ ఏడీఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు చేతుల మీదుగా పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి కిరణ్ కుమార్, మధిర టౌన్ మరియు రూరల్ ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్. మైథిలి విద్యుత్ శాఖ రెవెన్యూ ఆఫీస్ ఏఏఓ కే. రాజేశ్వరి, జేఏఓ డి. వినయ్ మధిర టౌన్ ఫోర్ మెన్ వి. రఘు, సిహెచ్. శ్రీధర్ విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి పై కేసు

## : ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్
## అపార్టుమెంట్ నిర్మించి ఇస్తామని నమ్మించి బాధితులను మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కేసు నమోదు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ప్రాంతంలో నాలుగు ఎకరాల భూమిలో హ్యాపీ హెూమ్ అపార్టుమెంట్ పేరుతో అభివృద్ధి చేసి 24 నెలలో నిర్మించి ఇస్తామని అగ్రిమెంట్ చేసి బాధితులను నమ్మించి ప్లాట్లకు డబ్బులు తీసుకొని మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకట నారయణ (ఖమ్మం) పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. 2021 లో సర్వే నెంబర్ 546 వెలుగుమట్ల ప్రాంతంలో హ్యాపీ హెూమ్ అపార్టుమెంట్ అభివృద్ధి పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేశారని ఖమ్మం రూరల్ మండలం ఏదులపూరానికి చెందిన మారుపాక వెంకట చారి ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.


# మృతుల చిత్రపటానికి దండి నివాళి

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్:**
ఖమ్మం రూరల్ మండలంలోని మద్దివారిగూడెం కు చెందిన సిపిఐ పార్టీ సభ్యులు చిక్కుళ్ళ వెంకటమ్మ, చిక్కుళ్ళ కృష్ణవేణి క్యాన్సర్ తో ఇటీవల మృతిచెందగా... గురువా రం ఇంటి వద్ద దశదిన కర్మను నిర్వహించారు. దీనికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజయ్యి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు వెంపటి రాము, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, మేళ్లచెరువు నరేష్, మృతుల కుటుంబ సభ్యులు తులసీరామ్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించాలి

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలిం చాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖా స్తులు, ధరణి పెండింగ్ దరఖాస్తులపైన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జెడ్పి సీఈవో నాగలక్ష్మి, పిడి హౌసింగ్ శంకర్, ఆర్డీవో, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలో తో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇం దిం మ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీ లిం చాలని, వచ్చిన దరఖాస్తులను మూడు జాబితాలుగా ఎల్ –1 ఎల్–2 అదేవిదంగా ఎల్ –3 గా విభజించాలని ఆదేశించారు. పేదల్లో అత్యంత పేదలకు, దివ్యాంగులు, ఏ ఆధారం లేని వారికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరిం చాలని సూచించారు. ఎల్ఆర్ఎస్కు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచి ంచారు . మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని అయన అన్నారు.ప్రజల ప్రయోజ నాలని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారుల ను ఆదేశించారు.

తక్కువ సంఖ్యలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి మాడ్యూ ల్‌లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ స్థాయిల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సత్వరమై పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారం రోజుల్లో ధరణి మాడ్యూల్లో పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుపై మంత్రి తుమ్మలకు వినతి

## –మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్న మంత్రి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** జూలూరుపాడు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పా టుకు విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొ నాయకులు ట్రేడర్స్ మాట్లాడారు. మండల కేంద్రంలొ ప్రస్తుతం కొనసాగుతున్న ఉప మార్కెట్ ప్రవేట్ స్థలంలో నిర్వహిస్తున్నారని వివరించారు. జూలూరుప ాడు ఉప మార్కెట్ ఖమ్మం జిల్లా ఏన్కూర్ మార్కెట్ కు అనుసంధానంగా కొనసాగుతుందని మంత్రి కి తెలిపారు. దింతో మార్కెట్ లొ పొండాల్సిన సౌకర్యాలు పొందలేక హమాలీలు,వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. జూలూరుపాడు ఉప మార్కెట్ కు ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి పత్తి విక్రయించేందుకు వస్తుంటారని,శాశ్వత మార్కెట్ లొ ఉండాల్సిన కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల కు వివరించారు. మినీ మహారాష్ట్ర గా పేరుగడించిన జూలూరుపాడు ఉప మార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేసి అభివృద్ధిపరిస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు జూలూరుపాడు లొ శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, టెడర్స్ పెండ్యాల రామ నరసింహారావు, షేక్ అన్వర్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు పాల్గొన్నారు.

# సింగరేణి ఓబి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## – ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ ) డిమాండ్




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ఎ లని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సివై పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ శరత్ డిమాండ్ చేశా రు. గురువారం సత్తుపల్లిలో టీ యు సి ఐ కార్యాలయం లో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వారికి ప్రతి నెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్ జీతంలో కట్ కాగానే మొబైల్లో మెసేజ్లు పంపించాలని వారు డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికులకు లాగానే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఎల్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి మాట్లాడుతూ, ఓబీలో కాంట్రాక్టు కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, వారికి ఆరోగ్య చెకప్ చేయించాలని, వేతనంతో కూడా సెలవులు ఇవ్వాలని కోరారు. అనంత ఓబీ ఆపరేటర్ల నూతన కార్యవర్గా నీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీఅమర్లపూడి శరత్ ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షులు గా సీ హెచ్ వెంకటేష్ ఉపాధ్యక్షులుగా కె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా పి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఎం రా జా కోశాధికారిగా వి అశోక్ తో పాటు పదిమందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో బి రమేష్ రవికుమార్ మురళీకృష్ణ ప్రసాద్ రవి బాలరాజు రంగారావు పాల్గొన్నారు.

# దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని





**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడి షియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపే ఎట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా, రంగారెడ్డి జిల్లా కూకట్ పల్లిలో పనిచేశారు. జిల్లా ప్రధ ాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలను బహుకరించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండివర్రె గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికై గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ రూ5 లక్షలతో పక్కాఇండ్లు నిర్మించటానికి రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చూట్టింది. దీనిలో భాగంగా మొండివర్రెకాలనీలో బేతం రవి – నాగలక్ష్మి ఇంటికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం భూమిపూజ సంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యం , ఏఈ జి రాము , ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, దమ్మపేట సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి ,మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు, స్థానిక గ్రామస్తులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హీరో షోరూం పై దాడి

## –ఆరు బైకులు ధ్వంసం సిబ్బందిపై దాడి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** హీరో బైక్ షోరూమ్ పై దాడి చేసి బైక్లను ధ్వంసం చేసిన ఘటన పెనుబల్లి మండలం వియం బంజర్ లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో దుర్గా మోటార్స్ హీరో షోరూమ్ లో బుధవారం మధ్యాహ్నం ఖమ్మం లోని శ్రీ శ్రీ శ్రీ ఆటో మొబైల్స్ యజమాని ఈశ్వర ప్రగాఢ హరి బాబు అతని కుమారుడు రంగనాద్ లు వద్ద బైకులు కొనకుండా భద్రాచలం నుండి కొనుగోలు చేస్తున్నాడని వివిఎం బంజర్ శ్రీ దుర్గా మొబైల్స్ షోరూములోకి ప్రవేశించి సిబ్బందిని దుర్భాషలాడి షో రూమ్ లో ఉన్న ఆరు బైక్ లోని విచక్షణ రహితంగా ధ్వంసం చేసి షోరూమ్ లో పనిచేస్తున్న చారి అనే వ్యక్తిపై దాడి కూడా చేశారని దుర్గా మోటార్ యజమాని చైతన్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హీరో షోరూం యజమాని లేని సమయంలో దాడి తండ్రి కొడుకులు దాడికి పాల్పడ్డారని వివరించారు. దాడి దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డ్ అయినట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 7, మార్చి 2025

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** గత 30 సంవత్సరాల నుండి బండారు ఎల్లయ్యతో ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడి ఎంతోమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్ది వారికి రైల్వే, పోలీస్, ఆర్మీ, ఇతర రంగాల్లో స్థిరపడడానికి బాక్సింగ్ ఎంతో ఉపయోగపడింది. ముఖ్యంగా కొత్తగూడెం జిల్లా నుండి చాలామంది క్రీడాకారులు బాక్సింగ్ ద్వారా వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. బండారి ఎల్లయ్య సహకారం వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ సంఘం ఏర్పాటుకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ వారిచే'ఆఫిలియేషన్' పొంది భద్రాద్రి కొత్తగూడెం బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగినది. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ సంఘం నూతన కమిటీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సంఘ చైర్మన్ గా లగడపాటి రమేష్, అధ్యక్షులుగా ఉదయ్ కాంత్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఎం. రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా వై. శివ సుబ్రహ్మణ్యం, ముఖ్య సలహాదారులుగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అయిన కె.సంజీవరావు ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారి అయిన సంగం వెంకట పుల్లయ్య ,టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, ఎల్టా జిల్లా అధ్యక్షులు దస్తగిరి ,చీఫ్ పాట్రన్ గా హైకోర్టు అడ్వకేట్ అయిన యెర్రా కామేష్, జవహర్ రెడ్డి ,మిత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్...ఉపాధ్యక్షులుగా షమివుద్దీన్, శ్రీకాంత్,రమేష్, శంకర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీస్‌గా ధారా నగేష్, అరుణ్ కుమార్, కన్నయ్య, శ్రీమూర్తులు, లీగల్ అడ్వైజర్ గా మారపాక రమేష్, ట్రెజరీగా రవీందర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మహేందర్, రతన్ సింగ్, దుర్గ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, నవీన్ యశ్వంత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా కమిటీ మొదటి సమావేశంలో జిల్లా చైర్మన్, చీఫ్ పాట్రన్ లగడపాటి రమేష్, యెర్రా కామేష్ మాట్లాడుతూ గ్రామీణ యువతి యువకులకు ఈ బాక్సింగ్ పట్ల సరియైన అవగాహన లేక ఈ అమూల్యమైన బాక్సింగ్ విద్యను నేర్చుకోలేక పోతున్నారన్నారు. కావున వారికి అవగాహన కల్పిస్తామన్నారు. బాక్సింగ్ పట్ల ఆసక్తి కలిగిన యువతీ, యువకులకు వేసవి కాలంలో ఉచిత బాక్సింగ్ శిక్షణ నిర్వహిస్తామని, బాక్సింగ్‌ను నేర్చుకోవాలనుకుంటున్న క్రీడాకారులకు బాక్సింగ్ సామాగ్రిని ఉచితంగానే అందిస్తామని, క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లక్ష్యం అని చెప్పారు. వేసవి కాల ఉచిత శిక్షణలో ఎన్ఐఎస్ శిక్షణ పొందిన ఈశ్వర్, జాతీయ స్థాయిలో బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన శివ సుబ్రహ్మణ్యం శిక్షకులుగా ఉంటారన్నారని తెలిపారు.ప్రస్తుతం నేతాజీ వ్యాయామశాలలో శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాలను క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు శమీ ఉద్దీన్ పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగానే కేటీపీఎస్ బూడిదను సరఫరా చేస్తున్నాం




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచలో ఉన్న కేటీపీఎస్ 56 అధ్యక్షులకు సంబంధించిన బూడిదను చెరువు నుండి అన్ని నిబంధనలు పాటిస్తూనే సరఫరా చేస్తు న్నామని బూడిద సప్లై చేస్తున్న కాంట్రాక్టర్లు బట్టు కృష్ణ హరి తదితరులు తెలిపారు. గురువారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ తమపై కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తు న్నారని తాము కోర్టు నుండి అనే అనుమతులు తీసుకున్న తర్వాతనే బూడిద రవాణా చేస్తు న్నామని అన్ని రకముల కష్ట నష్టాలను భరించి తాముఈ సరఫరా చేస్తున్నట్లుగా తెలిపారు.

## పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలి

### కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రహమాన్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కొత్తగూడెం డి.ఎస్.పి. ఎస్.కె అబ్దుల్ రహమాన్ పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతత వాతావరణంలో ఎగ్జామ్ రాయాలని విద్యార్థులకు సూచించారు.ఎగ్జామ్ నిర్వహిస్తున్న సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో కూడా సెల్ ఫోన్లు పరీక్ష గదుల్లోకి తీసుకురావద్దని సూచించారు. పరీక్షలు ముగిసేంతవరకు బయట వ్యక్తులని ఎట్టి పరిస్థితుల్లో కూడా లోనికి పంపవద్దన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ పి శివరామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ ప్రవీణ్, దుర్గ, పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

### పి ఓ డబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు తొడం దుర్గమ్మ, నూపా సరోజినిలు పిలుపు




**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి, నేటికీ 114 సంవత్సరాల అయిందని, నాటి నుండి నేటి వరకు మహిళలపై జరుగుతున్న అణచివేత, వివక్షకు, అసమానత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారని, అయినప్పటికీ నేటి సమాజంలో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయనీ, కానీ,తగ్గలేదని, హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయని, కనుక మహిళపై జరుగుతున్న దాడులకు,పరువు హత్యలకు అత్యాచార్లకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర నాయకురాలు తోడం దుర్గమ్మ పిలుపునిచ్చారు. దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీస్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా సభను నిర్వహించారు.ఈ సభకు గంగాధర నాగమణి అధ్యక్షత వహించారు. అనంతరం తొడం దుర్గమ్మ, నూపా సరోజినిలు హాజరై మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పసిపాపల నుండి పండు ముసలి వరకు ఎవరికీ రక్షణ లేదని మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు నామమాత్రంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ఆర్జి కార్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్ అభయ హత్య, అత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా నిరసన నిరసన జ్వాలలు పెల్లుబికాయని, దోషులను శిక్షించాలని నిరవధికంగా ఆందోళన చేశారని, ఫలితంగా, దోషుల్లో ఒక్కరిని మాత్రమే బాధ్యులు చేసి, పోలీసులు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాష్ట్రంలో పరువవర్తులు జరుగుతున్నాయని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్న మహిళా కానిస్టేబుల్‌ను తమ్ముడే హత్య చేయటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేరగాళ్లకు కఠిన శిక్షలు తప్పవని ప్రధాని మోడీ హెచ్చరించారని, కానీ సమాజంలో కుల రక్తసిని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ప్రజల్లో అసమాన తలను అనైక్యతను సృష్టించడమే గాక మహిళలపై మరింత అణిచివేతకు హింసలకు పోరుగలిపే మనువాద భావజాలాన్ని మహిళపై జరుగుతున్న దాడులకు ఈ పరువాతేలకు వ్యతిరేకంగా మహిళా లోకం నడుంబించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలపై నేరం పాపమని, కఠిన శిక్షలు తప్పవన్న మాటలను చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలని డిమాండ్ చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జుంజు నూరి ముక్తేశ్వరి, పెళ్లూరి మంగ, పర్వతం జ్యోతి, పవిత్ర, సోడం కుమారి, దారబోయిన లక్ష్మి, ధారబోయిన మంగ, తాటి రాఘవమ్మ, తంగేళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ, పురుష సమానత్వంకై పోరాడాలి

### సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమించాలి : పిఓడబ్ల్యు పిలుపు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** స్త్రీ, పురుష సమానత్వంకై పోరాడాలని, సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమించాలని పి ఓ డబ్ల్యు పిలుపునిచ్చింది. గురువారం స్థానిక కార్మికుల అడ్డ వద్ద జరిగిన కరపత్ర ఆవిష్కరణలో పిఓడబ్ల్యూ కొత్తగూడెం డివిజన్ నాయకురాలు సంధ్య మాట్లాడుతూ ఈనెల 8 శ్రామిక మహిళల పోరాట దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరారు.స్త్రీ, పురుష సమానత్వంకై పోరాడాలని, ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, సమాన పనికి - సమాన వేతనంకై ఉద్యమించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలన్నారు. స్త్రీ ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతికంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే,స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందన్నారు.కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారే,తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీ ని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల మహిళా సమస్యలను అంగన్వాడీ కార్యర్తల సమస్యలను, నర్సుల సమస్యలను, మున్సిపల్ వర్కర్ల సమస్యలను, ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, గృహ హింసలకు వ్యతిరేకంగా, వరకట్నపు వేధింపులకు వ్యతిరేకంగా, ఇతర అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరాడాలని పిఓడబ్ల్యూ తెలుపునిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శాంత గంగా, రాజేశ్వరి, దేవి,పద్మ, మంగ, మరియా, కుమారి, కవిత,చంద్రకళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### ఎంపీడీవోను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం ఆ వేడుకల్లో పాల్గొనాలని చుంచుపల్లి మండల పరిషత్ అధికారిని సుభాషి నికి గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత, ఉమాదేవి, లావణ్య, పాల్గొన్నారు.

## ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### జీఎంను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిఎం కార్యాలయంలో జియం శాలెం రాజ్‌కు ఆహ్వానం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు గురువారం అందజేసారు. సానుకూలంగా స్పందించిన జిఎం తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత, ఉమాదేవి, లావణ్య, పాల్గొన్నారు.

## మాన్విత, సుష్మాలను సన్మానించిన రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్) - కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యు పిఎస్ గేమ్స్ జనరల్ కెప్టెన్ కందుకూరి నాగమోహన్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా లో ప్రతిభ కనబర్చిన మాన్విత, సుష్మా క్రీడాకారిణులను మహిళా దినోత్సవం పునస్కరించుకొని ఐఎన్ టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ చేతుల మీదుగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి తో పాటు పబ్లిక్ సెక్టార్ల నుండి కూడా ఎన్నో మెడల్స్ తీసుకురావడం జరిగిందన్నారు. ఇది సింగరేణి లందరికీ గర్వకారణం అని తెలియజేస్తూ, గోల్డ్ , సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ తీసుకువచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బుడిగ రాజేశ్వర్ రావు , మోహన్ రెడ్డి, నాగుల శంకర్ , భీముడు, కేఆర్ఎల్ రెడ్డి , శ్రీనివాస రెడ్డి, సంగా రావు, గులాం గౌస్, మల్లికార్జున్, వినోద్, అశోక్, గూడూరు మల్లికార్జున్,అజ్మీరా మహేష్, అర్జున్, ఈశ్వర్, సిద్దేశ్వర్, సందీప్, క్రీడాకారులు, ఐఎన్ టియూసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు

### అనుమానితుల సమాచారం ఇద్దాం పోలీస్ శాఖకు సహకరిద్దాం



కరకగూడెం: సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోని వలస ఆదివాసి గ్రామాలైన రేగళ్ళ, పడిగపూరం, అంగోరుగూడెం, నిమ్మగూడెం, కొత్తూరు, నీలద్రిపేట, అశ్వపూరంపాడు గ్రామాలలో మావోయిస్టులు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఈ వాలు పోస్టర్లు ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో వెలవడంతో స్థానికంగా కలకలం రేపుతున్నాయి. శాంతియుత జీవనం మన హక్కు అనుమానితుల సమాచారం ఇద్దాం పోలీస్ శాఖకు సహకరిద్దాం మావోయిస్టుల వద్దు అభివృద్ధి అంటూ బుధవారం వాలు పోస్టర్లు వెలిశాయి. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న వలస ఆదివాసీ గ్రామాలలో ఒక్కసారిగా మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ పేరుతో వాలు పోస్టర్లు వేలవడంతో వాలస ఆదివాసీ గ్రామప్రజలు ఒక్కసారిగా ఉలికిపడ్డారు.

## కనీస వేతనం రూ 26,వేలు ఇవ్వాల్సిందే





### సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ డిమాండ్

### కలక్టరేట్ వద్ద కార్మికుల ధర్నా

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- వివిధ ప్రభుత్వ , ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జరిగిన కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నాలో ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయాలన్నారు.వివిధ పని ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతన జీవోను అమలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న షెడ్యూల్ పరిశ్రమ కార్మికుల నూతన వేతన సవరణను వ్యతిరేకించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే వేతన జీవన వెనక్కు పంపి కనీస వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . బిజెపి కేంద్రంలో అధికారంలో వచ్చాక కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ ,కార్మికుల శ్రమను అగౌరవపరుస్తుందని ఆయన విమర్శించారు. నెలకు 4628 రూపాయలు నిర్ణయం చేసి కార్మికులకు ఇవ్వాలని కొత్త వేతన చట్టాన్ని సవరణ చేసి ఇచ్చే ప్రక్రియ ప్రారంభిస్తూ సవరణలు చేస్తుందని, కార్మికుల శ్రమను దోపిడీకి గురి చేసే విధంగా ఈ వేతన పద్ధతిని సవరించి కనీస వేతనం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలిచి పోరాటం కొనసాగించాలని ఆయన కోరారు.ధర్నా అనంతరం జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ కి సిఐటియు ప్రతినిధి బృందం, వివిధ రంగాల కార్మికులు కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సిఐటియు నాయకులు కత్తి నరసింహ, ప్రదీప్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి లక్ష్మక్క ఆధ్వర్యంలో ఆటల పోటీలు



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- ఈనెల 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం వారి సతీమణి లక్ష్మక్క ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవరణలో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దొడ్డ డానియల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్ రెఫరీలుగా ఉండి లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, రోప్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. లెమన్ స్పూన్ ఆటలో మొదటి బహుమతి సి.హెచ్. ఇంద్ర, ద్వితీయ బహుమతి భానోత్ శారద, తృతీయ బహుమతి మేధరి నిర్మల, గెలుచుకున్నారు. మ్యూజికల్ చైర్ ఆటలో మొదటి బహుమతి చిల్లా విజయభారతి, ద్వితీయ బహుమతి రమ్య, తృతీయ బహుమతి మేదరి నిర్మల రమ్య గెలుచుకున్నారు. కాగా సాయంత్రం జరిగిన రోప్ తాడు గుంజుట పోటీలో గాలిపల్లి స్వరూప టీం మొదటి బహుమతిని గెలుచుకున్నారు. రన్నింగ్‌లో మొదటి బహుమతి చిల్లా విజయభారతి,నిర్మల,సంగీత గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మక్క మాట్లాడుతూ నేటి నవీన యుగంలో మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాకుండా మెరుగైన రీతిలో ముందుంటున్నారని ఆమె తెలిపారు. కుటుంబాన్ని నడిపే స్త్రీలు దేశాన్ని పాలించవచ్చని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రపంచానికి చాటి చెప్పారని ఆమె అన్నారు. పురుషులతోపాటు సమ భాగమైన స్త్రీలు రాజకీయంలో భాగస్వామ్యం కావడం లేదని ఆమె ఆవేదన చెందారు. రాజకీయ, విమాన, విద్యా, వైద్య,క్రీడా రంగాలలో స్త్రీలు ముందుంటున్నారని ఆ రంగాలలో తమ బిడ్డలను పాలు పంచుకునే విధంగా శిక్షణ ఇప్పించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని ఆమె కోరారు.మానవ మృగాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు అజాగ్రత్తగా ఉండకుండా ధైర్యాన్ని కూడా కట్టుకుని దగ్గరలోని పోలీస్ స్టేషన్కు సమాచారం ఇస్తూ ప్రమాదం నుంచి బయటపడే విధంగా ఉండాలని అన్నారు. ప్రతి తల్లి తన కుమార్తెలను ఎంతవరకు చదువుతే అంతవరకు చదివించాలని, చిన్నప్పటినుండే ధైర్య సాహసాలను నేర్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, ధనుంజయ్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, చిల్లా విజయభారతి, మేదరి నిర్మల, గాలిపల్లి స్వరూప, వెంకటలక్ష్మి, బానోత్ శారద కే. పద్మ,పి. స్వాతి,పి. లలిత, వరలక్ష్మి మేడం, తదితరులు పాల్గొన్నారు.

## 11న ఛత్రపతి సంభాజీ మహారాజ్ వర్ధంతి

### నివాళులర్పిద్దాం.. దేశభక్తిని చాటుదాం..



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - ఛత్రపతి సంభాజీ మహారాజ్ 336వ వర్ధంతి సందర్భంగా వీర శివాజీ మహారాజ్ సేన కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈనెల 11న కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు జోగు ప్రదీప్ తెలిపారు. గురువారం వివేకానంద యువజన సేవాభారతి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ ధర్మ రక్షణకు తన ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన గొప్ప యోధుడు ఛత్రపతి సంభాజీ మహారాజ్ అని గుర్తు చేశారు. రాజ్య కాంక్షతో తండ్రిని నిర్బంధించి, సోదరుల తలలు తెగనరికి ఢిల్లీ సింహాసనం అధిష్టించిన ఔరంగాజేబ్ హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన క్రూరుడన్నారు.అలాంటి వారిని దక్షిణ భారత దేశంలో అడుగు మోపనీయకుండా ముచ్చెమటలు పట్టించి మొగల్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన మహనీయుడని కొనియాడారు. సంభాజీ మహారాజ్‌తో నేరుగా తలపడలేని ఔరంగాజేబ్ తన కుటిల బుద్ధితో కుట్రపన్ని సంగమేశ్వర్‌లో సంభాజీని బంధించి చిత్రహింసలకు గురిచేసినా తాను నమ్మిన ధర్మ పరిరక్షణ కోసం మృత్యువును సైతం లెక్క చేయక తుది శ్వాసవరకు పోరాడిన మరాఠా యోధుడు సంభాజీ మహారాజ అన్నారు. అలాంటి మహ వీరుని చరిత్ర గత పాలకుల వలన చీకటి అధ్యాయంగా మిగలచ్చడం సోచనీయం అన్నారు. ధర్మ పరిరక్షకులకు స్ఫూర్తిదాయకంగా నిలిస్తున్న భరతమాత ముద్దు బిడ్డ సంభాజీ మహారాజ్ వీరత్వం, ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశభక్తులు, జాతీయ వాదులందరూ ఈ నెల 11న నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిల్లి రాజేశ్వరరావు, లక్ష్మణ అగర్వాల్, స్వప్న, రాజన్న, దిలీప్, బదే రమేష్, యామిని, గుమలాపురం సత్యనారాయణ, లింగాల విజయ్, అరుణ్, అశోక్, అభిషేక్, గొడుగు శ్రీధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇవే ఫలితాలు పునారావృతం

### -ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజెపీ విజయోత్సవ సంబురాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రానున్న ప్రతీ ఎన్నికలలో బీజెపీ ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... తెలంగాణ లో ఇవే ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పట్టభ్ర దులు, ఉపాధ్యాయులు, మేధావులు బీజేపీ కి అండగా నిలిచారని అన్నా రు.కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు.రానున్న అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ కు పరాజయం తప్పదని అన్నారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు కృష్ణారావు,దుర్గారావు,షేక్ షర్ఫుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం,కళ్యాణం నాగేశ్వరరావు,దివాకర్, అడపాల శ్రీను,వీరబాబు, కంటి లకి నారాయణ గోపి హరవరన్,గెలా నాగసాయి. కందరబోయిన గోపి,విలిగేటి వెంకటేష్,క్రాంతి,గిరి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

### -ఎండ తీవ్రత నుంచి నర్సరీలో మొక్కలను సంరక్షించాలి

### -ఎంపీడీవో యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మం డలం లోని మంగాపురంతండా లోని వివి ధ పనులను పరిశీలించారు.తొలుత అమ్మ అదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు.పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.నర్సరీలో మొక్కలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. కంపోస్ట్ షెడ్ ను సందర్శించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడారు...పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుచికరమైన భోజనం అందించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలను సంరక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేయాలని పేర్కొన్నారు. పంచాయతీలో పన్నులు వసూలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నందిగామ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పన్నుల వసూళ్ళు పూర్తి చేయాలి

### ఖమ్మం డిపిఓ ఆశాలత









**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్)** బోనకల్, చింతకాని మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు వంద శాతం వసూళ్ళు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలో బోనకల్, చింతకాని మండలాల పంచాయతీ కార్య దర్శులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల లోని ఇంటి పన్నులతో పాటు వ్యాపార సముదాయాల లైసెన్సులను మార్చి 20 లోగా రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం కింద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరిత గతిన విచారించి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీ డివిజనల్ అధికారి రాంబాబు, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీఓ లు వివి ఎస్ శాస్త్రి, పర్వీన్ కైసర్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా మల్క కొమరయ్య, అంజిరెడ్డిల విజయాలకు అభినందనలు

### -బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఘన విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులు ముల్క కొమరయ్య మరియు అంజిరెడ్డిలకు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులకు విద్యావంతులకు ధన్యవాదాలు తెలియ చేశారు. వారి విజయం మామూలు విజయం కాదని మొత్తం తెలంగాణ బీజేపీ కార్యకర్తలు తమ విజయం గా భావిస్తున్నామని అన్నారు. తెలంగాణలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు జరిగిన గెలిచేది బీజేపీ అభ్యర్థులేనని అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని ఇప్పుడు ప్రజల చూపు బీజేపీ వైపు వున్నదని, రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుపు కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. తెలంగాణలో కూడా ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని దీనికి నిదర్శనమే ఈ ఇద్దరి అభ్యర్థుల గెలుపని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఎక్కడ ఉంది అని ఎద్దేవా చేసిన వారు ఒక సారి మా బలంచూడండి లోక్ సభ లో 8మంది, రాజ్యసభలో ఇద్దరు ఎంపీ లు, విధాన సభలో 8మంది ఎమ్మెల్యే లు, శాసన్ మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు మొత్తంగా 20 మంది అని వారికి చురకలు వేశారు. దేశ వ్యాప్తంగా మోడీ గారి పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, వారి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కూడా తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ప్రజలంతా బీజేపీ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

# ఆళ్ళపాడు గ్రామాన్ని సందర్శించిన నీటిపారుదల శాఖ ఎస్ఈ

### -రెండు రోజుల్లో సాగు నీటిని అందిస్తాం

### -రైతుల విజ్ఞప్తి మేరకు నీటి విడుదలకు అంగీకారం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఎండుతున్న మొక్కజొన్న పంటలను కాపాడేందుకు జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ఈ వాసంతి, ఆ శాఖ ఈఈ రామకృష్ణ లు గురువారం సందర్శించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సాగుచేసిన మొక్కజొన్న పంటల పరిస్థితిని గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సాగునీరు విడుదల కాకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉందని రైతులు తెలిపారు. దీంతో స్పందించిన ఆ శాఖ ఉన్నతాధికారులు రైతుల పంటలను కాపాడేందుకు నీటి విడుదలకు అంగీకరించారు. మరో రెండు రోజుల్లో సాగునీటిని సరఫరా చేస్తామని రైతులందరూ నీటి వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాగు చేసిన పంటల పరిస్థితిని, అన్నదాతల ఆందోళనను గమనించి గ్రామానికి వచ్చిన ఉన్నతాధికారులను రైతులు అభినందించారు. అధికారుల హామీ మేరకు మరో రెండు రోజుల్లో సాగునీరు సరఫరా అయితే తమ పంట పొలాలను కాపాడుకోవచ్చునని రైతులు తమ అభిప్రాయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి వినయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఏఈఈ, పిల్లలమర్రి ఏడుకొండలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటాలకు సిద్ధం కండి

### సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల కొరకు పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పి ,నేటికీ సంవత్సరం కాలం గడిచిన ఇంతవరకు 6 గారెంటీలు ఎక్కడ సరిగ్గా అమల్లో లేవని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేయాలని,ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని రానున్న కాలంలో నిరంతరం పోరాటాలు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యనాయక్, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీను, వెంకన్న, నరసింహారావు, వెంగళరావు, వెంకన్న పాల్గొన్నారు.

# రేపు.. జిల్లాలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పర్యటన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటిస్తారు. తొలుత ఉద యం 10 గంటలకు చింతకాని మండలం పొద్దుటూ రులో బోనాల వేడుకకు హాజరవుతారు. గ్రామంలో నాభి శిల, ముత్యాలమ్మ అమ్మవారి పున: ప్రతిష్ఠ సందర్భంగా.. ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని ప్రఖ్యాత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరవుతారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది.

సూర్య www.suryaa.com
శుక్రవారం 07 మార్చి 2025

## కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అమలుకు కృషి చేసిన యోధుడు మోరంపూడి పుల్లారావు

**- కార్మిక పోరాటాలకు బాసటగా నిలిచిన ఎర్రజెండా బిడ్డ!**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సత్తుపల్లి ప్రాంత ంలో అమలు చేసే దానికి కృషి చేసిన యోధుడు అమరజీవి మోరంపూడి పుల్లారావు అని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని రావి వీర వెంకయ్య భవనంలో పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పుల్లారావు ప్రధమ వర్ధంతి సభలో శీలం మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ను సైతం ప్రజలకోసం ఎదిరిచ్చిన ధీరుడు మోరంపూడి అని కొనియాడారు.అనంతరం పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు,జాజిరి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,రైతుసంఘం జిల్లా నేత రావుల రాజబాబు లు మాట్లాడుతూ హమాలీ,లారీ తదితర రంగాల కార్మికుల పోరాటాలకు బాసటగా నిలిచిన దుర్యోధనుడు సత్తుపల్లి పట్టణంలో పార్టీని నిర్మించడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తుల్లో ఆనాడు అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంతంలో ఎనలేని కృషి చేసిన మహనీయుడు పుల్లారావు ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు అన్నారు.పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై మార్చి 10 నుండి జరిగే ప్రజా పోరాటాలను నిర్వహించడమే పుల్లారావు కు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ముందుగా పుల్లారావు చిత్రపటానికి సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నేత బండి రఘుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నేత పాకలపాటి ఝాన్సీ,చెరుకు కుమారి,చావా కవిత, బసవమ్మ,చావా రమేష్,బడే మియా,ఓలేటి శ్రీహరి,వలీ,గుదే రాము,సైదా ,వెంకటేశ్వరరావు,జిలానీ,ఆఫీస్ కార్యదర్శి చప్పిడి భాస్కర్,సింగరేణి యూనియన్ నేత రమణ,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ గ్రిడ్ ను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని తనికెళ్ళ గ్రామ సమీపంలో గల మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ను గురువారం విద్యుత్ శాఖ డీ ఈ ఆపరేషన్ ఖమ్మం టౌన్ రామారావు, ఏడిఈ ఆపరేషన్ పెద్దగోపతి,మిషన్ భగీరథ సిబ్బంది తో కలిసి ఆపరేటింగ్ సిస్టమ్ లను పరిశీలించారు.

వేసవి కాలంలో త్రాగు నీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా వాటర్ గ్రిడ్ ప్లాంట్ లో వున్న విద్యుత్ పరికరాలను పరిశీలించి సమస్యలు రాకుండా ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు రామారావు పలు సూచ నలు చేశారు.ఏ డి ఈ తేజావత్.తిలక్,పెద్దగోపతి సబ్ స్టేషన్ పరిధి ఏ ఈ రాయల.సురేష్,ఎల్ ఐ నరసింహారావు,భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా బి.జే.పి వైపు చూస్తున్నారు

**-రాష్ట్రం లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం**
**-విలేఖరుల సమావేశంలో, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,బి.జే.పి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

దేశ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో డబ్బులు ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ పేర్కొన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ ప్రతాప్ ఇంట్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా అభివృద్ధి అడుగు కూడా ముందుకు వేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కూడా 42 నియోజకవర్గాల్లో బిజెపి 2 ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్కాంల కాంగ్రెస్ను ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు పిఎఫ్ ఇవ్వడంలో, రైతుబంధు ఇవ్వడంలో నిధులు లేవంటూ నీరసంగా చెబుతూ మాటల గారడి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని, ప్రజలంతా బిజెపి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపులో కార్యకర్తల కృషి ఎంతో ఉందని ప్రతి కార్యకర్త కూడా అలా కష్టపడితే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కాంగ్రెస్కు చెంపపెట్టు లాంటిదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శీలం పాపారావు, నకిరేకంటే వీరభద్రం, లక్ష్మీనారాయణ గుప్తా, మంద సరస్వతి, మేకల నాగేందర్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి.జే.పి విజయం పట్ల సంబురాలు

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం వన్ టౌన్ లో ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద స్థానిక టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు హాజరై మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో వస్తున్న ఆదరణ చూసి ప్రత్యర్థులకు గుండెలు గుభేలు మంటున్నాయని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోవడంతో కేవలం సంవత్సర కాలంలోనే ప్రజావ్యతిరేకతను కూడగట్టుకుందన్నారు. ఏ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రజలు చెంప చల్లుమన్నట్టుగా ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెబుతున్నారని,అయినా కూడా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న తీరు ఏం మారట్లేదని ,ఒకవైపు ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ గురిగింజ గింజ తన నలుపెరుగదు అన్నట్టుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమైతుందని ప్రజలు, పట్టబద్రులు, ఉపాధ్యాయులు , విజ్ఞులు, విజ్ఞానవంతులు ఆలోచించి భారతీయ జనతా పార్టీకి పట్టంకడుతున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.. నాడు 317 జీవో పై భారతీయ జనతా పార్టీ చేసిన పోరాటం యావత్ తెలంగాణ, దేశ ప్రజలు మొత్తం చూశారు ప్రజా సమస్యలపై పోరాటం చేసి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయడమే బిజెపి లక్ష్యం అని అన్నారు.. బిజెపి పార్టీని ఆదరించి హక్కున్న చేర్చుకొని బిజెపి అభ్యర్థులను గెలిపించినటువంటి పట్టభద్రులకు ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలియజేస్తున్నానని అన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బస్సు సతీష్ టౌన్ నాయకులు పాలెపు రాములు, ఊరుకొండ ఖాదర్, పొట్టిమూర్తి జనార్ధన్, స్వర్ణ జగదీష్, రామారావు, నాగేందర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) యువజన నాయకులు సంక్రాంతి సతీష్ మృతి

**-నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ గురువారం అకాల మరణం చెందారు. మరణ సమాచారం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూదన రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి, పులమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, ఎస్ఆర్ ఠాగూర్ విద్యా సంస్థల చైర్మన్ సంక్రాంతి రవికుమార్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తమరావు, సంక్రాంతి చంద్రశేఖర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, కట్టా రాంబాబు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చింతనిప్పు ప్రసాద్, బంధువులు స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమం

## పిల్లలకు ఆటల పోటీలు, -సత్తుపల్లి లోని గవర్నమెంట్ హాస్పిటల్ పిసీ & పిఎన్ డి టి డ్రైవ్









ఖమ్మం (సూర్య బ్యూరో): జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి. సమీన్ వారి సిబ్బంది భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు లోని ఎస్సీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో పిల్లలకు ఆటల పోటీలు వాలీబాల్ , కోకో పోటీలు నిర్వహించారు అనంతరం సత్తుపల్లి లోని గవర్నమెంట్ హాస్పిటల్ పిసీ & పిఎన్ డి టి డ్రైవ్ బేటి జన్మోత్సవ కార్యక్రమం నిర్వహించి ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ , ఫ్రూట్స్ ఇచ్చి సత్కరించడమే కాకుండా గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపిసీ & పిఎన్ డి టి చట్టం పైన హాస్పిటల్స్ సిబ్బందికి మరియు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ పి ప్రమీల , ఎస్ఎఫ్ఎల్ కె సతీష్, సత్తుపల్లి డాక్టర్ హెడ్ నర్స్ , ఏఎన్ఎం, కల్లూరు ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు వీరనారీమణుల ఆధ్వర్యంలో హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో సదస్సు

ఖమ్మం (సూర్య బ్యూరో): ఈనెల 7 వ తేదీన వీరనారీ మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని " రాజ్యాం గం బహుజన మహి ళలు సాధికారత " అంశంపై ము ఒదస్తుగా సదస్సు నిర్వహించనున్నట్లు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , జిల్లా ఉపా ధ్యక్షురాలు భూక్యా జ్యోతి , కార్యదర్శి చందు గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. శుక్రవారం ఏడవ తేదీన పాత బస్టాండ్ సమీపంలోని హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళా మణులు హాజరవుతున్నారని తమ ప్రకటన లో తెలిపారు. రాజ్యాంగం బి బహుజన మహిళలు సాధికారత అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సుకు హాజరై మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు

ఖమ్మం (సూర్య బ్యూరో): సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్ నందు జరిగిన పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వతనేని వేణు గారి సోదరి పర్వతనేని రవీంద్రబాబు – సుశీల దంపతుల కుమార్తె రమ్య చౌదరి వెడ్స్ శివరామ్ చౌదరి వివాహ వేడుక హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దంపతులు, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మరియు జిల్లా నాయకులు ముత్యాల వెంకటప్పారావు ,బెల్లం వేణు గోపాల్ ..వీరితోపాటు మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, మాజీ ఎంపీపీ దొడ్డా హేమావతి – శంకర్రావు, కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణరెడ్డి, అంకం రాజు,పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తాసిల్దార్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలి

-జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత

-అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ల సత్యం





ఖమ్మం (సూర్య బ్యూరో): అంబేద్కర్ యువజన సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను తాసిల్దార్ వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖమ్మం డిఆర్ఓ ని, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్య నారాయణ ని కలిసి వినతి పత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తహసీల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోని శాశ్వతంగా వారిని విధుల నుండి తొలగించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదర్ల రాములు, తుడుం దెబ్బ జిల్లా నాయకులు తాటి పాపారావు, అంబేద్కర్ యూత్ జిల్లా అధ్యక్షులు డి.అశోక్, పాయం వెంకటేశ్వర్లు, ఎమ్.నగేష్ జి.కార్తీక్ తదితరులున్నారు.

## చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి ....

-చేనేత, జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి

ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (IIHT) హైదరాబాదు నందు నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 2025-26 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జులై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు.కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్పెంటర్స్ జేఏసీ ఆధ్వర్యంలో 17/3/25 నుంచి 26/3/25 వరకు జరిగే బందును జయప్రదం చేయండి



ఖమ్మం (సూర్య బ్యూరో): కార్పెంటర్స్ జేఏసీ సమా వేశం జేఏసీ కన్వీనర్ చిన్న బాణాల వీర బ్రహ్మ చారి ఆధ్వర్యంలో వర్తక సంఘ భవనంలో జరిగింది . ఇందులో మూడు యూనియన్లు ఒకే తాటి మీదికి వచ్చి రేట్లు పెంచాలని 17/3/25 నుంచి 26/3/25 వరకు నిర్వహించనున్న కార్పెంటర్స్ బందు కార్యాచరణకి సంబంధించిన అభిప్రాయ సేకరణ తీసుకున్నారు . కావున ఈ పది రోజులు జరిగే బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మచారి , ప్రధాన కార్యదర్శి సోమా నాగరాజు కుమార్ , కార్పెంటర్ మెస్త్రీలు మరియు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దోనోజు పాపాచారి , ప్రధాన కార్యదర్శి దిగజర్ల వెంకన్న , ఖమ్మం పట్టణ దుగోడమిషన్ కార్పెంటర్ మేస్త్రి %ఒ% వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దోనోజు శ్రీనివాసాచారి , ప్రధాన కార్యదర్శి సందూరి నాగాచారి , కార్పెంటర్ జేఏసీ కన్వీనర్లు మరియు పలువురు ఖమ్మం నగర కార్పెంటర్ మేస్త్రీలు పాల్గొన్నారు .

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాయల సుభాష్ చంద్రబోస్ ( రవన్న) 9వ వర్ధంతి సభ ను విజయవంతం చెయండి




.ఖమ్మం (సూర్య బ్యూరో): సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశం కామ్రేడ్ ములకలపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్ కైకొండయ్యగూడెంలో జరిగింది.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ గారు మాట్లాడుతూ..... ఈనెల తొమ్మిదో తారీఖున రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )తొమ్మిదవ వర్ధంతి ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విప్లవ సానుభూతిపరులు, ప్రజలు, కార్మికులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడినారు. రవన్న అణగారిన వర్గాల కోసం నిత్యం పనిచేసేవాడు అడవి ఉద్యమాన్ని కాపాడుతూ మైదాన ప్రాంతంలో పార్టీనిఅభివృద్ధి చేయడంలో కీలకపాత్ర వహించినటువంటి వ్యక్తి ఈరోజు దేశంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నది వీటిని ఎదుర్కోవడానికి ఫాసిజాన్ని అరికట్టడానికి ఐక్య ఉద్యమాలు తప్ప మరొకటి లేదని ప్రజా ఉద్యమాల ద్వారానే పాలకుల విధానాలను అరికట్టవచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణిపార్టీ వన్ టౌన్ కమిటీ కార్యదర్శి లెనిన్ భరత్ ఇమ్మడి వెంకటేశ్వర్లు ధరణ్ కృష్ణ చింతీరల నాగయ్య బొమ్మ కంటి రమేష్ రాచబంటి రవి తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల గుండెపోటు తో అకాల మరణం చెందిన PA శ్రీనివాస్ దశ దిన ఖర్మ కార్యక్రమం లో పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి..కుటుంబ సభ్యులను పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు